# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
25 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




# వ్యవసాయ భూమి వద్ద గొడవ..

### దంపతులపై దాడి

### పశువుల కోసం వాడుకుంటున్న స్థలంలో వివాదం

### దాడిచేసిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు

**భీమదేవరపల్లి ఆగస్టు 24 (నినాదం న్యూస్)**
వ్యవసాయ భూముల వద్ద పశువుల కోసం వాడుకుంటున్న ప్రభుత్వ స్థలంలో జరిగిన గొడవ దంపతులపై దాడికి దారితీసింది. బాధితులు మెరుగు రాజయ్య, మెరుగు శోభ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగపూర్ గ్రామంలో మెరుగు రాజయ్య, మెరుగు శోభ వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. తమ పాడి పశువులను వీరి భూమి పక్కనే ఉన్న స్థలంలో పశువుల కొట్టం ఏర్పాటు చేసుకుని వాడుకుంటున్నారు. ఆ భూమిని మీరు వాడుకోవద్దని అదే గ్రామానికి చెందిన బరిగె మీనయ్య అతని భార్య స్వరూప, కొడుకు విజయ్ అభ్యంతరం తెలిపారు. ఇది ప్రభుత్వ స్థలమని మేము వాడుకుంటే మీకు అభ్యంతరం ఎందుకని రాజయ్య దంపతులు అడిగారు. సదరు భూమి మాకు కావాలని తిడుతూ శుక్రవారం నాడు రాజయ్య అతని భార్య శోభను కొట్టారని వాపోయారు. కాగా బాధితుడు మెరుగు రాజయ్య దంపతులు అదేరోజు సాయంత్రం ములుకనూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన వ్యవసాయ భూమి పక్కనే ఉన్న కొంత ప్రభుత్వ భూమిని సుమారు 20 ఏండ్లుగా వాడుకుంటున్నానని, పశువుల పాక, గడ్డివాము, కల్లం బండ ఏర్పాటు చేసుకున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు భూమికి సంబంధంలేని వ్యక్తి బరిగె మీనయ్య, ఈ ప్రభుత్వ భూమి తమదని మీకు ఈ భూమితో సంబంధం లేదని మెరుగు రాజయ్య దంపతులపై దాడి చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో బాధితులు రాజయ్య అతని భార్య శోభ మాట్లాడారు. తనతో పాటు చుట్టుపక్కల భూముల వాళ్ళు కూడా ఈ ప్రభుత్వ భూమిలో పశువుల పాకలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఈ స్టల వివాదంపై శనివారం భీమదేవరపల్లి తహాసిల్దార్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లినట్లు బాధితులు తెలిపారు. సోమవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్ లను పంపించి విచారణ చేపడతామని తెలిపారు.



# కొత్త ఆర్ఓఆర్‌తో సార్థకత

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం న్యూస్)**
కొత్త భూ హక్కు చట్టంతో ప్రజలకు సార్థకత వస్తుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024లో చేయాల్సిన మార్పు చేర్పులపై ప్రజలు ఇచ్చే సలహాలు సూచనలు అన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐ.డి. ఒ.సి) సమావేశ మందిరంలో కొత్త (ఆర్. ఒ.ఆర్ బిల్లు - 2024) తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం - 2024 పై సలహాలు సూచనలు చేసేందుకు న్యాయ వాదులు, రైతు సంఘాల నాయకులు, ప్రజా ప్రతి నిధులు, రెవెన్యూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భూహక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024లో పొందుపరచిన అంశాలు ఎంటి, ధరణి పోర్టల్‌లో ఉన్న అంశాలు ఎంటి, 2020లో తెచ్చిన ధరణి చట్టాన్ని మార్చి కొత్తగా చట్టం చేయాల్సినవవసరం ఏమొచ్చింది అనే అంశాలను నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భూమి సునీల్ కూలంకషంగా విడమరచి వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సునీల్ మాట్లాడుతూ 1936 నుండి ఇప్పటి వరకు (6) భూ చట్టాలను తీసుకురావడం జరిగిందని, 2020లో తెచ్చిన ధరణి చట్టం ద్వారా చాలా సమస్యలు వచ్చి పడ్డాయని అన్నారు. కొన్ని లక్షల ఎకరాల భూమి పార్ట్ బిలో చేరిపోయిందని, భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారుల వద్ద ఎలాంటి అధికారం లేకుండా పోయిందన్నారు. అన్ని సమస్యలకూ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అందుకే ధరణి చట్టంలో మార్పులు చేస్తూ కొత్త చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. 2024 చట్టం ద్వారా వ్యవసాయ భూమితో పాటు వ్యవసాయేతర భూమికి సైతం హక్కుల రికార్డు అందజేసే వీలు కల్పించింద న్నారు. (20) సెక్షన్‌లలో రూపొందించిన కొత్త చట్టం పాత చట్టాల్లో ఉన్న మంచి విషయాలను ప్రాతిపదికగా చేసుకొని భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా చట్టం రూపొందించడం జరిగిందన్నారు. సమస్యలు లేకుండా తమ భూమికి సంబంధించిన భూహక్కుల రికార్డు తయారు కావడం, అదేవిధంగా భూహక్కులు మారినప్పుడు సమస్యలు లేకుండా న్యాయ బద్ధంగా రికార్డులు మారడం కొత్త చట్టంలో ప్రధాన అంశాలుగా తెలియజేశారు. ధరణి సవరణకు సైతం ఈ చట్టంలో అవకాశం కల్పిస్తుందన్నారు. సెక్షన్ -4 ప్రకారం పార్ట్ బి లో ఉన్న వాటిని సైతం మార్పులు చేసుకోవచ్చని చెప్పారు. ఆధార్ కార్డు మాదిరి ప్రతి భూకమతాని కి ముందుగా తాత్కాలిక భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, సమగ్ర సర్వే తర్వాత శాశ్వత భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. మ్యూటేశ్ విషయంలో 18 రకాలుగా భూ బదలాయింపు జరిగేందుకు అవకాశం ఉందని మ్యూటేశన్ సమయంలో రెవెన్యూ అధికారుల ద్వారా విచారణ చేసి గడువులోగా మ్యూటేశన్ చేయడం కొత్త చట్టంలో నిర్దేశించడం జరిగిందన్నారు. -మిగతా 2లో

## యువతి న్యాయ పోరాటానికి

# ప్రజా సంఘాల సంఘీభావం

**భీమదేవరపల్లి ఆగస్టు 24 (నినాదం న్యూస్)**
ప్రేమించి సహజీవనం చేసి ఇప్పుడు తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తి ఇంటిముందు న్యాయపోరాటం చేస్తున్న యువతికి పలు సంఘాలు, పార్టీల నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో బొల్లంపెల్లి రంజిత్ ఇంటిముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండెపూడి గ్రామానికి చెందిన చిడిపి చంద్రకళ గత 15 రోజులుగా న్యాయ పోరాటం చేస్తుంది. పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన ఇప్పటివరకు అతని ఆచూకీ దొరకలేదని యువతి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పోలీసు కేసు నమోదు చేసారని, రంజిత్ అతని అన్న రాజు, తల్లిదండ్రులు రాంచంద్రం, కనకలక్ష్మీ, అక్కలు ధనలక్ష్మి, రమాదేవి తప్పుచేయకుంటే తప్పించుకు తిరగడం ఎంచుకని ఆయా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. యువతికి న్యాయం జరిగే వరకు ఆమెకు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డ్యాగల సారయ్య, మాజీ సర్పంచు కొలుగూరీ రాజు, మాడుగుల కొండయ్య, ఎంఆర్పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంఛార్జీ మాట వెంకటస్వామి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, మాడుగుల అశోక్, అంబాల చక్రపాణి, పచ్చునూరి కరుణాకర్, కండె చిరంజీవి, మాడుగుల పోచయ్య, మాడుగుల రాజు, సదానందం తదితరులు పాల్గొన్నారు.




# షార్ట్ సర్క్యూట్‌తో కిరాణా షాపు దగ్ధం

- రూ.20 లక్షల ఆస్తి నష్టం
- పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన శ్రీరామాంజనేయ కిరాణా షాప్ పూర్తి దగ్ధమైంది. ఇటి ఘటనపై ఎమ్మెల్యే షాపును పరిశీలించి షాపు యాజమాని కృష్ణను దగ్గరుండి అన్ని వివరాలను ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి తెలుసుకు న్నారు. అనంతరం షాపు యాజమానికి 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ వర్తక సంఘ అధ్యక్షుడు పాలాది సుమన్ ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త ఆర్ఓఆర్‌తో సార్థకత

**(మొదటిపేజీ తరువాయి..)**

భూమి అమ్మకం కొనుగోలు సమయంలో ఏదైనా అన్యాయం జరుగుతుందని సదరు వ్యక్తి భావిస్తే మ్యూటేశన్ కాకుండా ఆపే అధికారం రెవెన్యూ అధికారులకు కల్పించడం జరిగిందన్నారు. సాదా బైనామాలను సైతం క్రమబద్ధీకరించేందుకు కొత్త చట్టంలో అవకాశం కలించడం జరిగిందన్నారు. రికార్డుల సవరణకు, చిన్న చిన్న తప్పులను సవరించుకునేందుకు కోర్టుకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారులకు అప్పీల్ చేసుకునే సదుపాయం కొత్త చట్టంలో అవకాశం కల్పించిందన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టంలో ఇంకా మెరుగైన విషయాలు చేర్చడానికి, అత్యధిక ప్రజలకు ఉపయోగపడే అంశాల పై సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా సదస్సుకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, రెవెన్యూ, ఉపాధ్యాయ ఉద్యోగులను రిటైర్డు ఉద్యోగులను కోరారు. చాలా మంది తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలకు మేలు కలిగే విధంగా కొత్త భూహక్కుల చట్టం తీసుకురావడం జరుగుతుందన్నారు. సహజ సిద్ధమైన భూమి పై హక్కులను కల్పించేందుకు 1853లో అప్పటి నవాబు సాలార్జన్ సర్వే చేసి భూ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరెస్ట్ చేత సర్వే చేయించి చైనా సిల్క్ బట్ట పై నక్షా ముద్రించడం జరిగిందన్నారు. గ్రామాల్లో భూ రికార్డులను కాపాడటానికి అధికారి ఉండాలని సూచించారు. త్వరలో కవులు రైతులకు న్యాయం చేయడానికి కవులు చట్టం రాబోతుందని తెలియజేశారు. భూ రికార్డుల విషయంలో అధికారులు తప్పులు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంత మంది స్వలాభం కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని, ధరణి వల్ల అన్నదమ్ముల మధ్య పంచాయతీలు ఏర్పడ్డాయని అన్నారు. ధరణి వల్ల దాదాపు 20 లక్షల పట్టా భూములు ప్రోహిబిటెడ్ జాబితాలో




చేరాయని వాపోయారు. గ్రామాల్లో దేవాలయ భూముల చాలా ఉన్నాయని వాటికి సైతం భూ హక్కులు కల్పించే విధంగా చట్టంలో అవకాశం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి తిరిగి తీసుకోడానికి హైడ్రా కమిటీ జిల్లాలలో సైతం రాబోతుందన్నారు. కొత్త చట్టంలో ఏమైనా మార్పులు చేర్పులకు సలహాలు ఇస్తే ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ధరణిలో చిన్న తప్పు జరిగితే సరి చేసుకోడానికి వీలు లేకుండేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ చట్టం తీసుకువచ్చిన ముందుగా ప్రజాభిప్రాయ సేకరణ చేసి తర్వాత చట్టం రూపొందిస్తుందన్నారు. మొన్న రైతుభరోసా, నేడు భూ హక్కుల చట్టం పై ప్రజల నుండి సలహాలు సూచనలు తీసుకుంటుందన్నారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరూ తమ భూమి సంబంధించిన హక్కులు ఏ విధంగా పొందవచ్చు అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే రైతులు మోసపోకుండా ఉంటారన్నారు. చట్టాన్ని మంచి కొరకు ఉపయోగించాలి తప్ప చెడు కొరకు ఉపయోగించవద్దని ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేస్తే శిక్షలు పడే విధంగా చట్టంలో ఉండాలన్నారు.

దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ చట్టాలను రూపొందించడంలోప్రజా ప్రభుత్వం ప్రజలను భాగస్వాములను చేస్తుందన్నారు. ధరణి పోర్టల్ ఏజెన్సీల అవగాహన లోపం వల్ల పట్టా భూములు ప్రొహిబిటెడ్ జాబితాలో చేరిందని అన్నారు. దొరల భూమిని కాపాడుకోవడానికి చేసిందే ధరణి చట్టం అని చెప్పారు. ఇలాంటి విచారణ లేకుండా రాత్రికి రాత్రి ప్రభుత్వ భూమి పట్టాభూమిగా ను పట్టా భూమి ప్రభుత్వం మార్చారని విమర్శించారు. ధరణిలో సమస్యలు వస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలనేది లేదని గుర్తు చేశారు. ప్రజల భూ సమస్యలు తొలగించి శాశ్వత పరిష్కారానికి కొత్త భూ హక్కుల చట్టం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. డి.సి.సి.బి చైర్ పర్సన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ టిపన్ కేటాయించే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ పి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మదనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, సి. సెక్షన్ సుపరిండెంట్ కిషన్ నాయక్, ప్రజాప్రతినిధులు, బార్ కౌన్సిల్ సభ్యులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కోటగల్లి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం న్యూస్)**

ఈనెల 24న శుక్రవారం నో బ్యాగ్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కృష్ణాష్టమి వేడుకలు జిపిఎస్ కోట గల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆటపాట నృత్యాలతో విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా ఆనందంగా గడిపారు ఇందులో భాగంగా విద్యార్థులు కథలు పొడుపు కథలు నీతి కథలు జంతువులు వాహనాల శబ్దాలను మిమిక్రీ రూపంలో ప్రదర్శించడం అందర్నీ ఆకట్టుకుంది. తర్వాత కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఒక్కొక్కరు పోటీపడి పుట్టిని పగుల కొట్టడానికి పట్టుదలగా పోటీపడ్డారు. విద్యార్థినీలు ప్రదర్శించిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు దయానంద్, సుజాత, సరిత, మమత, స్రవంతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శ

**భీమిదేవరపల్లి ఆగస్టు 24 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ లో ఇవాళ మృతి చెందిన కదిరి కొమురయ్య కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ప్రకాష్ పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రతి వసంత ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సయ్యద్ భాష, మాజీ సర్పంచ్ ఫార్నంది వెంకటయ్య, మాజీ సర్పంచ్ పెదవేన కొమరయ్య, మాజీ ఉపసర్పంచ్ కదిరే ఐలయ్య,దప్పు శ్రీనివాస్, కుమ్మం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## తాగి వీరంగం సృష్టిస్తున్నారు

**- టౌన్ ఎస్ఐకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టు**

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం న్యూస్)**

వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి జర్నలిస్టు పోలిశెట్టి సురేష్ శెట్టిపై తన ఇంటి ముందు స్కూటర్ పార్కింగ్ చేస్తుండగా కాక 55 హొటల్ మాజీ ఎమ్మెల్యే జయరాములు ఇంటి దగ్గర హొటల్ నిర్వాహకులు ముగ్గురు వ్యక్తులు తాగిన మైకంలో ఇంటి దగ్గరికి వచ్చి దౌర్జన్యం వీరంగం చేయుటకు ప్రయత్నిం చారని ఇక్కడ స్కూటర్ ఎందుకు పార్కింగ్ చేస్తున్నావు ఎందుకు ఆపుతున్నావని దుర్భాషలాడి హంగామా సృష్టించినట్లు పోలిశెట్టి సురేష్ శెట్టి తెలిపారు. మాకు వనపర్తి లో పెట్రోలింగ్ నిర్వహించడానికి పోలీసులు అనుమతిచ్చారని తాగుబోతులు చెప్పినట్లు తెలిపారు. నా సొంత ఇంటి ముందు బైకును పార్కింగ్ చేసుకుంటుంటే యజమానిని అని చెప్పిన కూడా తాగుబోతులు వినకుండా దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించారు. హొటల్లో పని చేసే తాగుబోతులు ఉన్నట్లు తెలిపారు చివరకు ఆ సమయంలో నేను నా సెల్ ఫోన్ తీయడానికి ప్రయత్నిస్తే తాగుబోతులు వాహనంపై వెళ్లారని ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఇట్టి ఘటనపై సంబంధిత సామాజికవేత్త శరత్ చంద్ర మాట్లాడుతూ ప్రతి హొటల్ దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా హొటల్లో



పనిచేసే కార్మికులను త్రాగకుండా పోలీసులు చర్యలు తీసుకొని తాగిన వారిని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. వనపర్తిలో రాత్రి పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి అర్ధ రాత్రి వరకు బిర్యానీ హొటల్స్ నిర్వహిస్తున్న వారిని అదేవిధంగా అన్ని బిర్యాని హొటల్ దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వనపర్తి లో విచ్చలవిడిగా తాగి త్రిబుల్ రైడింగ్‌లో ప్రయాణిస్తున్నారని వీరిని కట్టడి చేయడంలో పోలీసులు దృష్టి పెట్టాలని ఆయన కోరారు.